# దారితప్పిన దేవత

హిందీమూలం : శ్రీ అజ్ఞేయ

అనువాదం : P. నాగరాజరావు

(గత సంచిక తరువాయి)

"ఇంకా ఒకపని మిగిలి పోయింది. ఇంకా ఒకసారి బిక్షం ఎత్తాలి, తరువాత' ... ఉన్నట్టుండి ఆగిపోయింది కత్తిమొన మీద వేలుగిస్తూ. "ఎంత పదునుగా వుందో చూశావు ?' అంది. నేను సాహసించి అడిగాను' మొదటిసారికూడ బిక్షంఅన్నావు త్యాగం అన్నావు. నేను అర్థచేసుకో లేక పోతున్నా అది '

"ఇప్పుడు చెప్పానంటే అలాగే అన్నిచెప్పిం తరువాత...' ఉన్నట్టుండి ఆగి పోయింది. కత్తి మొన మీద వేలు గీస్తూ 'ఎంత పదునుగా వుందీ చూశావు!' అంది, నేను సాహసించి అడిగాను. "మొదటి సారి కూడ బిక్షం అన్నావు త్యాగం అన్నావు. నేను అర్థం చేసుకోలేకపోతున్నా" అన్నా

'ఇప్పుడు చెప్పానంటే అలాగే అన్ని చెప్పేస్తాను ఇక సిగ్గుకు స్థానం లేదు. స్త్రీత్వం ముందే పోగొట్టుకున్నా ఈరోజు మానవత కూడ పోగొట్టుకొన్నాను. ఈరోజు నుండి అంతా ఒకటే నీవు వింటూ వెన్ను మధ్యలో ఆపకు"

నేను కాసుకుని కూచున్నా కలలో చెప్పినట్టు, యంత్రం నుండి శబ్దం వచ్చినట్టు చెప్పసాగింది.

"నీవు మైకేల్ క్రెస్కీ పేరు విన్నావా!"

పీటర్స్ బర్గ్‌లో ముగ్గురు ఆఫీసర్లను చంపి పారి పోయినతనే కదూ!

'అవును. అతడే మా సమితికి ముఖ్యుడు. ఈ మాట అని నావైపు చూచింది. నేనేం పల్కా లేదు. నా ముఖంమీద ఆశ్చర్యమున్నట్టు స్పష్టంగా తెల్సుకొంది.

చెప్పడం ప్రారంభించింది - 'అతడు విన్న ఇక్కడే, మాస్కోలో అరెస్టు చేయబడ్డాడు.' క్షణం నిశ్శబ్దం - అయన్ను అరెస్టుచేసి తీసుకుపోయే పోలీసులకుకూడ ఆయనెవరో తెలియదు కేవలం విప్లవకారుడన్న అనుమానంమీద అరెస్టు చేశారు క్రెస్కీసంగతి తెలుసుకోవాలనిపించింది. మామూలు పల్లెటూరి స్త్రీ వేషంతో పోలీస్ డిపార్టుమెంటుకు పోయాను. నేను అతని చెల్లెలని ఊరినుండి చూడ్డానికి వచ్చానని పరిచయంచేసుకొన్నా పోలీసులకు క్రెస్కీమీద అనుమానంలేదు. అయినా అక్కడ ఇక్కడ అడుగుతూనే వున్నారు పీటర్స్ బర్గ్ నుండి నా స్నేహితులను పిలిచి, వారితో కలసి విడిపించే ప్రయత్నం చేద్దామనుకొన్నా, కాని సమయంలేదు. అనునయం, వినయంతప్ప ఏమి చెయ్యలేను

ఓహ్! నా చేతకానితనంమీద ఎంతకోపమొచ్చిందని పళ్ళుకొరుకుతూ వుండిపోయాను. మనచేతకానితనం విస్పష్టత తెలియనంతవరకు విప్లవం ఆవశ్యకత మనకు తెలియదు."

నేను తదేకంగా వింటున్నాను

"నేను ఒంటరిగా ఏంచేయ్యాలనో చేసి తీరాల్సిందే ఎట్లక్రెస్కీని విడిపించగలిగితే అదేచేస్తా 'తరువాత నాకు ఉరిపడ్డా పర్వాలేదు నిశ్చయించుకొన్నా నాలుగు దూరమైంది విన్ననే నేను జనరల్ కొల్చిన్ బంగళాకువెళ్ళాను. ఆ సమయంలో కర్నల్ గోరోవాస్కీకూడ అక్కడే వున్నాడు. మొదట లోపలికి వెళ్ళడం పడలేదు. దర్వాన్ నా వస్త్రవులన్ని వెదికితీసుకొన్నాడు, ఎడ్చినతరువాత లోపలికి వెళ్ళాను జనరల్ కొల్చిన్ నన్ను తిట్టాడు ముందు. తర్వాత ఏం ఆలోచించాడో ఏమో 'ఏం సంగతి' అన్నాడు నేను ఓకట్టు కథ అల్లేశాను — మా అన్నయ్య నిర్దోషి పోలీసులు ఊరికే పట్టుకొన్నారు. జనరల్ దొర గొప్పవారు అంతా మీ చేతుల్లో వుంది. మీరు తలుచుకొంటే విడుదల చేయగలరు . నేను వాడి ఎదుట ఏడ్చా. వాడి కాళ్ళు కూడ పట్టుకొన్నా. ఎవరి నాలుక పెకికి పారేయాలనుకొన్నానో వాడి కాళ్ళే పట్టుకొన్నా. వాడు అంతా వింటున్నాడు. నేను అంతా చెప్పాను. వాడు ఏం మాట్లాడలేదు కొంత సేపటికి గోరోవస్కీకి సైగ చేశాడు. ఇద్దరు చెవులు కొరుక్కున్నారు. గోరోవస్కీనాతో - 'ఇక్కడరా నీతో కొంత మాట్లాడాలి' అన్నాడు. నేను వాడితో రెండో గది లోకివెళ్ళా చూడు! 'ఇప్పుడు' అంతా మా చేతుల్లో వుంది, కాని 'రేపు' ఏమీ వుండదు మీ అన్నయ్యను మేము కోర్టుకు తీసుకు పోవాలి తరువాత ..' వాడు ఈ మాట అని ఊరుకొన్నాడు 'మీరు యజమానులు. మీరు చెప్పినట్టు చేస్తా' అన్నా.

"జనరల్‌గారు మీ అన్నఎట్ల దయ చూపడానికి తయారుగా వున్నారు. కానిఒక షరతుమీద. నేను ఉత్సాహంతో అడిగా 'ఏమిటి?' వాడు నా సమీపానికివచ్చి 'మేరియా నీవు అపూర్వ సుందరివి'

ఆమె మాట్లాడుతూ ఉన్నట్టుండి ఊరుకుండి పోయింది నేను తలఎత్తి ఆమెవైపు చూచా ఆమెకళ్ళు విచిత్రమైన కాంతితో మెరుస్తున్నాయి, ఆమె హఠాత్తుగా లేచి నిలబడి నా ఎదుట నిలబడింది


ఆ షరతు ఏదో తెలుసా ! అటువంటి షరతు నీకు కలలోకూడ తోచదు. అదే ఒక్క షరతు. అదే త్యాగంచూస్తువుంది, ఒక్కసారి కమీజు దుమాలు చింపుతూ అంది.

'ఇదిగో నింతులూ ! ఇటువంటి సౌందర్యం వు ఎప్పుడైనా చూచావా ?' ఇప్పుడు ఆమెముఖం స్పష్టంగా కనిపిస్తూవుంది. మెడ. వక్షం... ఆమె అపూర్వలావణ్యం . వికసించిన సౌందర్యం. ఇటువంటి అపూర్వ, అనుపమ సౌందర్యం నిజంగా నేనెప్పుడు చూడలేదు. నా శరీరంలో విద్యుత్తు ప్రవహించింది. నేను చూపు మరల్చుకొన్నాను. కాని ఆమెకళ్ళు విశాలనేత్రాలు . వాటిలో వైరాగ్యం. అందుకోసం నేను సిద్ధమైగాలేదు. ఆమె పూడుకుంది. రెండు చేతులతో కమీజుకొలరు. దుమాలు పట్టుకుని నావైపు కరుణ, వ్యథలేదు. అవి శుక్రనక్షత్రహరితజ్యోతులు.

"ఇదిపలి. ఈ స్త్రీరూపం మైకేల్ క్రెస్కీని విడిపించేందుకు వెల' నేను అరవాలనుకొన్నా. ఎంత ప్రయత్నించినా శబ్దంరాలేదు.

ఆ నవహాదం గోరోవస్కీ నావద్దకొచ్చి అన్నాడు. "మేరియా! నీవు సుందరివి, మీ అన్నను విడిపించుకోవడం నీకు మామూలు విషయం." నా పైన పిడుగు పడింది. క్షణంవరకు ఆ షరతు అర్థంకాలేదు. సాగరతరంగాల్లా నాలో క్రోధం పొంగివచ్చింది. ముఖం ఎర్రబడింది. "పాపీ! కుక్కా అని వేగంగా బయటకు వచ్చేశాను. వెనక వాడి నవ్వు మాటలు వినబడుతున్నాయి. 'రేపు సాయంకాలంవరకు నిరీక్షణ.. తర్వాత..."

బయట చల్లగాలిలోకి వచ్చిన తర్వాత నా బుద్ధి పనిచేసింది శాంతంగా ఆలోచించాను. నాకర్తవ్యం! మైకేల్ క్రెస్కీ గౌరవం ఎక్కువో? లేకపోతే... క్రెస్కీని చనిపోనివ్వాలా? లేదు! మరి విడిపించే దెట్లా? పోలీసులు గుర్తుపడితే .. పీటర్స్‌బర్గ్ నుండి ఎవర్ని పిలిపించను? కాని సమయం ఒంటరిదాన్ని ఆ వరకు కర్తవ్యం, దేశం ముఖ్యం వీటికి విరుద్ధంగా ఓ స్త్రీ పతీత్వం. నేను నిర్ణయించుకొన్నాను. నా నిర్ణయం పట్ల నావిప్లవ మిత్రులు, ప్రపంచం అంతా ఉమ్మేస్తారు. నరకయాతన అనుభవించాల్సి వుంటుంది నేను నిర్ణయం తీసుకోవటంలో పడిన యాతన కంటే నరకయాతన ఏం వుంటుంది?" ఆమె ఆగింది. నేను ఊర్కోలేక పోయాను. బాధగా అడిగా .



"ఏమి నిర్ణయం?

"ఇప్పుడే. ఇక్కడినుండే జనరల్ కొల్చిన్ ఇంటికి వెళ్తాను. నా కథ పూర్తికాలేదు ఆ రోజు ఆరుగంటలకు కర్నల్ గోరోవస్కీ యింటికి పోయా నన్ను చూసినవ్వాడు.

"మేరియా! నీవు సుందరివే కాదు తెలివైన దానివికూడ. గౌరవం పోతే మళ్ళీ వస్తుంది మరి అప్పిపోతే దొరుకుతాడా?' అన్నాడు

నేను తలవంచి అన్నా — "మీరు జనరల్‌గారికి షరతు ఒప్పుకొన్నానని తెల్పండి.' వాడు అప్పుడు బట్టలువిప్పి ఉన్నాడు. 'నీవు ఇక్కడేవుండు. నేను టెలిఫోన్‌లో చెబుతాను.' వాడు టెలిఫోన్‌లో మాటాడుతున్నాడు. వాడివీపు నావైపువుంది. నాకు హఠాత్తుగా ఓ ఆలోచన తట్టింది నేను ఒరనుండి వాడికత్తి తీశాను మెల్లిగా అడుగులువేసుకొంటూ వాడివెనుక నిలబడ్డాను. వాడు మాట్లాడ్డం అయిపోయింది గోరోవస్కీ తిరిగి చూసేంతలో కత్తితో వాడివీపులోపొడిచేశాను. ఒక్క అరుపు లేకుండా ధాన్యంబస్తాలా కూలిపోయాడు. వాడి శవాన్ని బయటపడేసి పారిపోయా."

"ఏచేతుల్లో ఇంతశక్తివుందా?"

ఆమె నవ్వింది — 'నేను విప్లవకారిణి ఇటు చూడు. ఆమె కత్తి ఎత్తింది. పిడి ఒక చేతిలో మొన ఒకచేతిలో పట్టుకొని మోకాలి మీద కొట్టుకొంది. కత్తిరెండు ముక్కలయింది ఆ ముక్కల్ని టేబులుమీద ఉంచింది.

"ఇప్పుడేం చేస్తావు?"

'కొల్చిన్ వద్దకు పోతా ప్రెస్కీని పడిపిస్తా తరువాత...జేబు నుండి రివాల్వర్ తీసింది. 'ఇది కూడ గోరోవస్కీ వద్ద దొరికింది"

"ఏం చేస్తావ్?"

'ప్రయోగిస్తా' దాన్ని దాచేసింది నాలుగైదు నిముషాలు ఎవరు మాటాడ లేదు ఆమె కథనంతా సింహావలోకనం చేసుకొంటున్నా ఆమెలో ఎంత తీవ్రత్వం ఉంది. ఎంత కరుణవుంది! ఆమె దోషం ఏమిటి? విప్లవ కారిణి కావడం ఒక్కటే

హఠాత్తుగా నాకు ఓ మాట గుర్తు కొచ్చింది! ఇలాగే నీవు మొదట కూడ భిక్షం అడిగానన్నావ్ చెప్పగలవా? అన్నా. ఆమె నిల్చుంది మళ్ళీ టేబులుమీద కూచుంది. అది పాతమాట పీటర్స్‌బర్గ్‌నుండి పారిపోయి వచ్చిన రోజుల నాటిది ఒంటరిగా రాలేదు, నావెంట ఒక అమ్మాయికూడ ఉండింది నీవు పాలీనా పేరువిన్నావా "

'విన్నట్లేవుంది ఎక్కడ విన్నానో గుర్తులేదు"

'ఆమె నోవాగ్రాడ్‌లో పట్టుబడింది. వేశ్యల సందులో కాల్చి చంపబడింది'

'అవును గుర్తుకొచ్చింది తర్వాత ఇదంతా ఎందుకు జరిగిందని గొడవకూడ జరిగింది. కాని ఏం తెలియలేదు

'నిజమే! ఆ రోజుల్లో నేనుకూడ నోవాగ్రాడ్‌లో ఉండేదాన్ని ఓ వేశ్యవద్ద రోజు రాత్రిపూట ప్రజలు వచ్చేవాళ్ళు అసహ్యమైన సైగలు చేసేవారు. నా ఒళ్ళు చూసేవారు. రసంపోయిన నిమ్మకాయవలె రోగాలలో కుళ్ళుతూ పైకి మంచి మంచి బట్టలు కట్టుకొని. కులుకుతూ పెట్టుబడిదారులు వచ్చేవారు, ఓహ్ ఈ దృశ్యాన్ని చూడని వారు పెట్టుబడివారితనం, సామ్రాజ్యవాదాల భవిష్యత్పరిణామం తెల్సుకోలేరు. ధనాధిక్యత పేరుతో ఎంతకుళ్ళు సమాజంలో వస్తుందో తెల్సుకోవా లంటే చూచితీరాలి .. అక్కడ గదుల్లకెళ్ళేవారు. కొన్నిటిలో చీకటి...

ఆమె కొంతసేపు ఊరుకుంది 'అప్పుడప్పుడు వాళ్ళలో అందమైన శాంతులైన నవయువకులు కూడ వచ్చేవారు వారు గనుక రాకపోయినట్లయితే మేం అక్కడే చచ్చేవాళ్ళం

ఆ నవయువకులు మా సహాయకులు. మాకు పీటర్స్‌బర్గ్‌నుండి సూచనలు వచ్చేవి మేము ఆ సూచనలు సందేశాలు ఈ నవయువకులైన మా మిత్రులకు అందించేవారం. వారుమళ్ళీ ప్రజల్లో వాటిని చాటేవారు నోవాగ్రాడ్‌లో ఈ విధంగా మా విప్లవ శాఖ వెలిసింది అక్కడనుండి ఆర్క్‌ఏంజిల్, జోనాపావుల్ పీటర్స్‌బర్గ్ మళ్ళీ నోవాగ్రాడ్. ఆర్క్‌ఏంజిల్‌లో ఇద్దరు గవర్నర్లు హత్యచేయబడ్డారు

జోనాపావుల్‌లో ప్రభుత్వ అధికారుల ఇళ్ళు తగులబడ్డాయి నోవాగ్రాడ్‌లో పోలీసుఆఫీసర్లెందరో చంపబడ్డారు. తరువాత పాలీనా పట్టుబడింది. నేను మాస్కో వచ్చేశాను.'

"ఎట్లా పట్టుబడింది?"

"మేముండే వీధులు రాత్రులు పరచుకొంటాయి, పగలేమి ఉండదు. ఆ రోజు అవసరమైన పని ఉండింది పాలీనా పెద్ద కోటు వేసుకుని ముఖం కప్పుకుని బయటకు నడిచింది ఆమెజేబులో కొన్ని పత్రాలున్నాయి, ఒక పిస్టోలు ఆ పత్రాలందించేందుకే ఆమె వెళ్ళుతున్నది అదే సమయంలో..."

గడియారం పదకొండు కొట్టింది. ఉలిక్కిపడి. చాలా సేపయింది, నేను వెళ్ళిపోతా."

'ఎక్కడికి?'

"కొల్చిన్‌వద్దకు చివరి భిక్షంకోసం..."

తొందర తొందరగా బట్టలు వేసుకొని బయటపడింది నేను నిలబడ్డాను. నేను ఆగి ఆగి అన్నా. "స్వాతంత్ర్యయుద్ధానికి ఎన్నోతలలు బలికావాలి." నాకు నేను చెప్పుకున్నట్టు.

'ఇటువంటి స్వాతంత్ర్యయుద్ధంలో తలలే పగులుతాయో హృదయాలే పగులుతాయో ఎవడు చెప్పగలడు?

నేను ఊరుకున్నా. ఆమె నవ్వింది

"పంతులు! జీవితమెంత విచిత్రమో తెలుసా? డబ్బుకోసం వచ్చా కాని గుర్తుగా ఆ అశాంతిబీజం చల్లిపోతున్నా."

ఆమె చూపించినవైపు చూశాను. దీపం వెలుతురులో ఎర్రగా మెరుస్తున్నది. అది కత్తిపిడి.

హఠాత్తుగా తలుపులు తెరచుకొని మూయబడ్డాయి ... నా తలచెదిరింది. వర్షం ఇంకా కురుస్తూనేవుంది. పడగళ్ళు పడుతూనే వున్నాయి. కాని ఆమె? అక్కడ లేదు మిగిలింది నేను ఒంటరిగా-నాలో ఆ అశాంతి బీజం! ఆ అశాంతి విత్తనం ఎలా మొలకెత్తింది తరువాత చెబుతాను ఇంకా ఆ సంఘటనే ఉంది. ఆమె వెళ్ళిపోయింది నేను వ్యాసం రాయలేక పోయాను. ఒకసారి కాగితాలు చూశాను 'సఫల విప్లవం!" ఆ రెండు మాటలు నన్నుచూసి నవ్వినట్లుంది..." విస్మృత అహూతుల కాంతి జనక ఫలితం...

మోసం అంతా మోసం ఆ కాగితాల నిండి

[మిగతా 40 వ పేజీలో]

# దారితప్పిన దేవత

[34 వ పేజీ తరువాయి]

విప్పులో పడేశాను. అయిన శాంతిలేదు. ఆమె ఏం చేస్తుంది? ఆలోచించాను. కొల్పిన్ ఇంట్లో... క్రెస్కీ విడుదలవుతాడు. కాని తరువాత... ఆ ఉద్ధరణకు ప్రతిఫలం ఆనందం, ఉల్లాసం అక్కడ వుంటాయా? అక్కడే ముంటుంది? - వ్యథ - జ్వాల - పాశవిక తాండవం... స్వాతంత్ర్య ఆహ్వాన ముందు వలసినచోట విరిగి పోయిన స్త్రీ హృదయపు మూలుగు దీపం ఆర్పేశాను. గదిలో చీకటి నిప్పు కణికల నుండి ఎర్రకాంతి కుర్చీ కాళ్ళనీడ విచిత్ర నాట్యం చేస్తూవుంది. ఆలోచిస్తున్న... ఈ సమయంలో కొల్పిన్ ఇంట్లో ఏం జరుగుతూవుంటుంది? మేరియా చేరి వుండవచ్చు క్రెస్కీ మాస్కో వీధుల్లో దాగేందుకు వెళ్ళి వుండవచ్చు తనను కాపాడినది ఆలోచిస్తాడు? అసలు మేరియా సంగతే తెలుసా? బహుశా వారిద్దరు కలియవచ్చు అక్కడ కాని కొల్పిన్ వలవనిస్తాడా? మేరియా త్యాగం ఎవరు తెలుసుకోలేరు. సముద్రంలో కొట్టుకుని పోతు ఒక్కసారి ఆరిపోయే దీపంలాగా ఆమె కథ అక్కడే ముగిసి పోతుంది. నేను ఆమె పేరు కూడ తెలుసుకోలేదు. ఎంత హాస్యాస్పదం.

గడియారం పన్నెండుకొట్టింది ఉలిక్కిపడ్డాను. బీభత్సమైన దృశ్యం నా కళ్ళముందు నాట్యం చేసింది. కొల్పిన్...మేరియా. ఆ దృశ్యాన్ని ఆలోచించడనుకూడ శక్తి లేకపోయింది. వడగళ్ళు మిద పడుతున్నాయి, దాని ధ్యానమేలేదు. కళ్ళు విప్పుకుని ఆ రాత్రి చీకటిలో వర్షం బిందువుల్ని చూడాలని ప్రయత్నం చేస్తున్నా. తూర్పులో మసక వెలుతురు వచ్చింది. నా స్వప్నం తెగిపోయింది. నా కాళ్ళు, చేతులు చలికి స్పర్శజ్ఞానం పోగొట్టుకున్నాయి. వర్షంలో అన్నట్టు అన్నా. 'అక్కడ ఏం జరగాలో జరిగే వుంటుంది." లోపలికి పోయి కంబళి కప్పుకున్నా వేడికోసం. ఆ రోజు సంఘటన ఇక్కడ ముగుస్తుంది. కాని రెండుమూడు సంఘటనలు జరిగాయి. వాటికి, దీనికిసంబంధముంది. అదీ చెబుతాను.

"జనరల్ కొల్పిన్, కల్నల్‌గోరోవస్కీ తమ ఇండ్లలో హత్యచేయబడ్డారు. కొల్పిన్‌ని ఓస్త్రీ రివాల్వర్‌తోకాల్చి, తానుకూడ కాల్చుకొంది. కల్నల్ గోరోవస్కీ కత్తితో హత్యచేయబడినట్టు తెలుస్తూవుంది. అతడికృత్తి, రివాల్వరు రెండు మాయమైనట్టు చెప్పబడుతుంది, కొల్పిన్‌ను చంపిన రివాల్వర్‌మీద గోర్కోవిస్కీపేరు ఉండటంవల్ల ఇద్దర్నీ హత్యచేసినది ఆ స్త్రీయేనని అనుమానిస్తున్నారు. పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. కాని రహస్యం తెలియనంలేదు."

ఇదీ మరుసటిరోజు పత్రికవార్త: దీనిలో క్రెస్కీపేరుకూడ లేదు. ఈ రహస్యం ఈరోజు కూడ తెలియదు, కాని కొన్నిరోజుల తరువాత క్రెస్కీ పీటర్స్ బర్గ పోలీసులతో పోరాడుతు చంపబడినట్టు విన్నాను. ఆ రహస్యం అలాగే అణిచి వేయబడింది క్రెస్కీకు కూడ తనను ఆ అర్ధరాత్రి ఎందుకు హఠాత్తుగా వదిలి వేశారో తెలియక పోవచ్చు. క్రెస్కీ చంపబడ్డాడని తెలిసినరోజు నా రక్తం పొంగింది. క్రెస్కీకోసంకాదు. మేరియా అన్నమాటలు గుర్తుకొచ్చి. స్కూల్లో ఉపన్యాసమిచ్చాను. జీవితంలో మొట్టమొదటి సారిగా విప్లవాన్ని సమర్థించాను. నన్ను తరువాత రష్యా నుండి బహిష్కరించారు. విప్లవ పోషకులకు అక్కడ చోటులేదు.


ఈరోజునేను పారిస్‌లో వున్నాను, ఇప్పుడూ అధ్యాపకుడినే. కాని అభిరుచిలేదు. ఈరోజుకూడ విప్లవసాహిత్యం చదువుతునే వున్నా. చదివే సమయంలో నా అజ్ఞానం మీదేదృష్టిపోతుంది. నావస్తు సంగ్రహం అలాగేవుంది. ఇప్పుడు దానిలో అమూల్యవస్తువు - ఆ విరిగినకత్తి. ఉపన్యాసాలు యివ్వడం మానేశాను. నాలో విషాదంకూడిన అశాంతి, క్షోభించే అశాంతి గూడుకట్టుకొంది.

అగ్నిపర్వతం నుండి అగ్నివస్తుంది. ఆరిపోతుంది కాని గట్టిపడిన నల్లనిలావారాళ్ళుఅలాగే స్థిరంగా వుంటాయి. తుపాన్‌వస్తుంది కాని విరిగిన కొమ్మలు వాడిపోతాయి. నదిలో ప్రవాహం వస్తుంది. తగ్గిపోతుంది, కాని ప్రవాహంలో కొట్టుకొచ్చిన గడ్డి, గాదం, కర్రలు ఒడ్డుపైన కుళ్ళుతూ పడివుంటాయి.

ఈ కత్తి విరిగిన కత్తి కూడ మేరియా రాకకు స్మృతి చిహ్నంగా మిగిలి పోయింది. విరిగిన కత్తిని చూసినపుడంతా రెండు ముందే కళ్ళ ముందుకు వస్తాయి. నేను హఠాత్తుగా అడుగుతా. మేరియా ఇవనోవనా: నీవు మనిషా? రాక్షసా? లేక స్వర్గభ్రష్ట, దారి తప్పిన దేవతవా?

★

డిజైన్



సుంకరి శ్రీనివాసరావు, వీరఘట్టాం.

అన్నావంటే ఇంకేం లేదు. ఇలా అనేకంటే పుట్టంగానే వడ్లగింజవేసి చంపెయ్యలేకపోయావు? అని అనేది." వెంటనే ఆవిడ 15 ఏళ్ళ రమను పట్టుకొని బాదబాదేది. ఇలా చేస్తే ఆ పిల్లకి తల్లిమీద ప్రేమ ఎలా ఉంటుందండీ. చూసేవాళ్ళకు ఎంత అసహ్యంగా ఉంటుంది? తల్లి ఆ సంగతి తెల్సుకోలేకపోతే ఆ తల్లి తల్లేకాదు. అప్పుడు తల్లీ కూతుళ్ళ మధ్య జన్మతః వచ్చే మమతానురాగాలు నశించి, పరస్పర విరుద్ధ భావంతో, ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తిస్తారు. అలా కాకుండా తల్లులు. వారి పిల్లలమనస్తత్వమునకు తగినరీతిగా ప్రవర్తిస్తూ ఎదకు అనుకూలంగా పరిస్థితిని సృష్టిస్తూ వారి మనసుల్లో తల్లంటే ఒకపవిత్రమైన స్థానాన్ని స్థాపించుకోవాలి. అప్పుడేపిల్లలను పెంచటంలో తల్లి కృతకృత్యురాలవుతుంది. "మాపిల్లకు ఎలాంటి బట్టలు బాగుంటాయండీ" అని పక్కింటి వారిని యడిగే కంటే ఆవిడ పిల్లలనే అడిగి తెలుసుకొని శక్తికి మించకుండా కొనిపెట్టగలిగి తృప్తిపరచ గలిగితేనే ఆతల్లి నిజంగా పిల్లలకు జన్మఇచ్చిన తల్లి అవుతుంది. "ఎందుకు పుట్టారురా భగవంతుడా" అని ఎప్పుడూ రోదిస్తూ ఉంటే నిజంగా ఆ యింటిని ఆ తల్లే నరకం కూడ చేస్తుంది. తల్లికి మనసులో ఎన్ని బాధలున్నా, పిల్లల ఎదుట తృప్తిగా నిండుగా సంతోషంగా ప్రవర్తించ గలిగితేనే. ఆ తల్లి ఆ యింటిలో భర్తకు పిల్లలలోను ఒక ఉన్నతమైన స్థానాన్ని పొంద గలుగుతుంది.

కొందరిండ్లల్లో కూతురు తన స్నేహితులను ఇంటికి తీసుకొస్తే, తల్లి వారికి చాటుగానో, లేక ఎదురుగానే (చాలామంది ఎదురుగా అనరనుకోండి) ఎందుకొచ్చారురా అన్నట్లు వ్యంగ్యభాషణ చేస్తే వాళ్ళు తిరిగి మనఇంటికి ఇంక ఎలావస్తారు? అప్పుడు ఆ కూతురి మనసెలాఉంటుందో కూడ కొందరు తల్లులు ఊహించలేరు. ఊహించితే అలా అననేఅనరు. నేను ఒకసారి నాస్నేహితురాలి ఇంటికి వెళ్ళాను. నిజంగా వాళ్ళింట్లో నా స్నేహితురాలికంటే వాళ్ళమ్మ ఎంత ఆప్యాయంగా మాట్లాడిందో, నేను వర్ణించలేను. బొట్టుపెట్టి మళ్ళీమళ్ళీ వస్తుండమ్మని అంటుంటే నిజంగా నేను ఎంత సంతోషించానో. ఎన్నిసార్లు వెళ్ళినా, వాళ్ళమ్మ కించిత్తు మాత్రమైనా విసుక్కోడు. పైగా మంచిగా నడుచుకునే విషయాలు ఎంత తియ్యగానో బోధించేది. నా స్నేహితురాలు కూడ వాళ్ళమాట జవదాటదు.

'తల్లులు పిల్లలను, ఇలాంటి వయసులో పెంచటం" అన్నదానిమీద వ్రాయాలంటే ఇలాంటి బాధ్యతలు ఆడ పిల్లలను అత్తవారింటికి పంపునంతవరకు కోకొల్లలుగా ఉంటాయి. అందువలన తల్లి తన కూతురిని అత్తవారింటికి పంపునంతవరకు సంపూర్ణంగా తన బాధ్యతను నిర్వర్తించ గలిగితే, ఆ కూతురు ఇటు పుట్టినింటికి, మెట్టినింటికి మెప్పు తేగలుగుతుంది.

★